ప్రతిష్టాత్మకంగా 'జగనన్న సురక్ష'


చిన్నచెప్పలిలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామని ఇది పేద ప్రజలకు రక్షగా నిస్తోందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని చిన్నచెప్పలి సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేసి మాట్లాడారు. గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష.. కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. ఎన్‌టీఆర్, మహానేత వైఎస్సార్‌లు ఐదున్నరేళ్లు, జగనన్న నాలుగేళ్లు సీఎంగా పని చేశారన్నారు. చంద్రబాబు వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చి పదనాలుగున్నరేళ్లు అధికారంలో ఉన్నప్పటికి ఒక్క మంచి పథకం తీసుకురాలేక పోయాడన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నాలుగేళ్లలో ప్రజలకు రూ.3.65 లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారన్నారు. మన ప్రభుత్వం వల్ల మంచి జరిగితేనే నాకు ఓటేయండి అని అడుగుతున్న ఏకైక సీఎం వైఎస్ జగన్ అన్నారు. డ్వాక్రా, రైతు, బంగారు రుణ మాఫీ చేస్తానని గద్దెనెక్కిన చంద్రబాబు ఆ హామీలను పూర్తిగా విస్మరించాడన్నారు. పార్టీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి మాట్లాడుతూ చిన్నచెప్పలి గ్రామంలో ఇటీవల రూ.20లక్షలు వెచ్చించి మంచి నీటి సౌకర్యం కల్పించారన్నారు. రూ.10లక్షలతో డ్రైనేజీ పనులు చేశారన్నారు. కార్యక్రమంలో ఏపీపీఎస్సీ బోర్డు మెంబర్ నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, బుజ్జన్న, పుల్లారెడ్డి, నాగేంద్రారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎన్‌సీ పుల్లారెడ్డి, రాజారెడ్డి, చెన్న కేశవరెడ్డి, హిదాయత్, గండి భాస్కర్, ఏడీఏ నరసింహారెడ్డి, ఎంపీడీఓ చలపతి, తహసీల్దార్ సరస్వతి, ఎంఈఓ బేబిలు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : మండలంలోని కొలుములపల్లి పంచాయతీలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే కడప నగర పాలక సంస్థ పరిధిలోని మామిళ్ళపల్లె-1, 2, సచివాలయాలతో పాటు కొలుములపల్లె సచివాయాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సహాదారుడు రాజోలి వీరారెడ్డి, డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, 17వ డివిజన్ కార్పొరేటర్ చంద్రహాసరెడ్డి, 16వ డివిజన్ ఇన్‌చార్జ్ నాగిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, సర్పంచ్ సుబ్బరాయుడు, ఎంపీటీసీ వెంకటరెడ్డి, పల్లా పెంచల్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, ప్రసాద్ రెడ్డి, బీసీసెల్ నాయకుడు వేణుగోపాల్, ఎస్సీసెల్ నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని తలపనూరు, ఎస్.పాలగిరి సచివాలయ పరిధిలో ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ లింగారెడ్డి వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డిలు పాల్గొని లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేసి మాట్లాడారు. ఓబుల్‌రెడ్డిపల్లె వద్ద ఉన్న వాగుపై వంతెన నిర్మించేందుకు ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి కృషితో రూ.57లక్షలతో పనులు ప్రారంభించామన్నారు. ఓబుల్‌రెడ్డిపల్లెలో నిర్మించాల్సిన సచివాలయం, రైతుభరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రాలను నేలతిమ్మాయపల్లెలో ఏర్పాటు చేశామన్నారు. ఈ గ్రామాన్ని 2004లో జగన్‌రెడ్డి దత్త తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో గోనుమాకులపల్లె సర్పంచులు విజయరాముడు, సురేంద్రకుమార్, ఎంపీటీసీలు శివసంధ్య, వీరభద్రారెడ్డి, రాఘవయాదవ్, రమేష్, వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ వీరయ్యాయాదవ్, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక గ్రామ సచివాలయం-3లో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర హార్టికల్చర్ సలహాదారులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి పాల్గొని సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు 801 రకాల సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడారు. మండల స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ వెంకటసుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.వి.ఎస్.ఆర్, వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, జేసీఎస్ కన్వీనర్ ఎర్రసాని నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసరాజు, తహసీల్దార్ పఠాన్‌అలీఖాన్, ఎంపీడీవో గంగనపల్లి సురేష్‌బాబు, నాయకులు, పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : అర్హతే ప్రామాణికంగా కుల మతాలకు, పార్టీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం 100 శాతం అర్హులకు లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తోల్లగంగనపల్లె గ్రామ సచివాలయ ఆవరణలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, సర్పంచ్ రాజన్న, ఎంపీటీసీ రామక్రిష్ణ, వైఎస్ఆర్‌సీపీ నేతలు శివకుమార్‌రెడ్డి, చంద్రారెడ్డి, మల్లికార్జునరెడ్డి, విశ్వనాథరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీవో జుబేద, తహసీల్దార్ శంకర్‌రావు, ఈవోపీఆర్‌డీ ప్రసాద్, వలంటీర్లు పాల్గొన్నారు.

పెండ్లిమర్రి..

పెండ్లిమర్రి : మండలంలోని నందిమండలం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం-2, రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. సచివాలయ వ్యవస్థతో పూర్తిస్థాయిలో ప్రజలందరికీ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. గ్రామస్థాయిలోనే సుపరిపాలన అందించాలన్న లక్ష్యంతోనే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. సచివాలయాలతో పాటు రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, సర్పంచ్ రామమోహన్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, తహసీల్దార్ ఉదయభాస్కర్ రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : మండల పరిధిలోని గొరిగేనూరులో గ్రామ సర్పంచ్ మత్తయ్య అధ్యక్షతన మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి వెంకట్రామిరెడ్డి లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అరుంధతి, వ్యవసాయాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండల పరిధిలోని కోమన్నూతల గ్రామ సచివాలయంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీఓ. సురేంద్రనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని కోమన్నూతల, ఎగువపల్లె, తాతిరెడ్డిపల్లె, కె.చెర్లోపల్లె గ్రామాల్లో వారం రోజులుగా వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను గుర్తించి లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుష్ప, తాతిరెడ్డిపల్లె సర్పంచ్ మల్లికేశవ రెడ్డి, కోమన్నూతల మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, డీటీ త్రిభువన్ రెడ్డి, ఎంఈఓ నారాయణరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్రారెడ్డి, ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక 4వ సచివాలయంలో తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీగాయత్రి, జేసీఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షుడు బాబాషరీఫ్‌లు పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కె.ఆదినారాయణరెడ్డి, ఎంపీటీసీ హబీబుల్లా, వార్డు సభ్యులు సురేంద్ర, బండల షుకూర్, సచివాలయ కన్వీనర్లు శ్రీను, శ్రీధర్, గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేములలో..

వేముల : మండలంలోని మబ్బుచింతలపల్లెలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి పాల్గొని 11 రకాల సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. జగనన్న సురక్షతో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యమన్నారు. ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, ఎంపీటీసీ మల్‌రెడ్డి, సర్పంచ్ రంగనాథం, వైఎస్సార్‌సీపీ నాయకులు శివశంకర్‌రెడ్డి, నాగమల్లారెడ్డి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : బాలతిమ్మయ్యగారిపల్లె సచివాలయంలో సురభి గ్రామ సర్పంచ్ రమణమ్మ అధ్యక్షతన మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట జడ్పీటీసీ సభ్యుడు తాటిగొట్ల శివప్రసాదరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికేట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వలంటీర్లు ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేదమూర్తి, ఈవోపీఆర్డీ గంగులయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత పాల్గొన్నారు.


వీఎన్‌పల్లె : ధృవీకరణ పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ రఘునాథరెడ్డి, తదితరులు


లింగాలలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


వేములలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న మండల ఇన్‌చార్జి, తదితరులు


చక్రాయపేటలో లబ్ధిదారులకు సర్టిఫికేట్లను అందజేస్తున్న జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి

విద్యుత్ సమస్యలు పరిష్కరించడం హర్షణీయం


విద్యుత్ సమస్యల పరిష్కార సదస్సులో మాట్లాడుతున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి

కమలాపురం : మండల రైతుల నుంచి వచ్చిన విద్యుత్ సమస్యలను పరిష్కరించడం హర్షణీయం అని హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సబ్‌స్టేషన్ వద్ద నిర్వహించిన రైతుల విద్యుత్ సమస్యల పరిష్కార సదస్సుకు ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ ఎస్.రమణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 35 మంది రైతులు తమ సమస్యలను అర్జీల రూపంలో విన్నవించారు. ఏడు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన 28 సమస్యలను 10 రోజుల్లో పరిష్కరిస్తామని ఎస్ఈ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంబటూరు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో దీర్ఘ కాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఎస్ఈ దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి అప్పటికప్పుడు పరిష్కరించడం హర్షణీయం అన్నారు. రైతులకు ఏ సమస్య వచ్చిన తక్షణం పరిష్కరించమని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి నిత్యం అధికారులతో రివ్యూ సమావేశాలు నిర్వహించి సూచిస్తున్నారని గుర్తు చేశారు. ఏపీఎస్‌పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎస్.రమణ మాట్లాడుతూ కొత్త వ్యవసాయ కనెక్షన్లు నమోదు చేసుకున్న వారికి తక్షణం విద్యుత్ సర్వీసులు ఇవ్వాలని సిబ్బందికి ఆదేశించారు. పగటిపూట రైతులకు ఇచ్చే 9గంటల ఉచిత విద్యుత్ సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. డీబీటీ పథకం ద్వారా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడమే కాక సంస్థకు ప్రతి యూనిట్ అకౌంటబిలిటిలోకి వస్తుందన్నారు. రానున్న వర్షాకాలంలో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం సబ్ స్టేషన్‌ను పరిశీలించి సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు డివిజన్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏడీ నరసింహారెడ్డి, ఏఈ చాంద్ బాషా, వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, ఎన్‌సీ పుల్లారెడ్డి, ఇందిరెడ్డి శ్రీనువాసులరెడ్డి రైతులు పాల్గొన్నారు.

నూతన తాగునీటి పైపులైన్ ప్రారంభం


తాగునీటి పైపులైన్ కొళాయిని ప్రారంభిస్తున్న సర్పంచ్ శ్రీనివాసులు, తదితరులు

వేంపల్లె : పట్టణంలోని రాజారెడ్డినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పైపులైన్‌ను మంగళవారం గ్రామ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు ప్రారంభించారు. స్థానిక 6వ సచివాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి ఆ ప్రాంత మహిళలు తమ కాలనీకి కొత్త పైపులైన్ ఏర్పాటు చేసి తాగునీరు అందించాలని కోరారు. ఎంపీ సూచన మేరకు సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, ఈఓ సుబ్బారెడ్డిలు ఆ ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే కొత్త పైపులైన్ ఏర్పాటుతోపాటు కొళాయిల కనెక్షన్లు వేశారు. దీంతో స్థానికులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బ్రహ్మయ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు కె.ఆదినారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్ పుల్లయ్య, వార్డు సభ్యులు సునీల్, బండల షుకూర్, నగేష్ సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ గ్రిడ్ పనులను వేగవంతం చేయండి


వాటర్ గ్రిడ్ పనులను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

లింగాల : మండలంలోని పార్నపల్లె చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సమీపంలో నిర్వహిస్తున్న వాటర్ గ్రిడ్ పనులను వేగవంతం చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ సంజీవరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన సీబీఆర్ వద్ద వాటర్ గ్రిడ్ నిర్మాణ పనులలో భాగంగా ఇంటెక్‌వెల్, ట్రాన్స్‌ఫార్మర్, పైపులైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. సుమారు రూ.480 కోట్లతో నియోజకవర్గంలోని ఏడు మండలాలకు తాగునీరు అందించేందుకు వాటర్ గ్రిడ్ పనులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పనులు సక్రమంగా జరుగుతున్నాయని కితాబునిచ్చారు. కార్యక్రమంలో ఈఈ విజయభాస్కర్, డిజైనర్ డీఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ టమాటాల కోసం బారులు తీరిన జనం


టమాటాల కోసం క్యూలో నిలబడిన జనం

పులివెందుల రూరల్ : ప్రస్తుతం మార్కెట్‌లో కిలో టమాటా రూ.150 ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కిలో రూ.50కే సబ్సిడీతో ఇచ్చే విధంగా చర్యలు చేపట్టింది. అందులో భాగంగా పులివెందుల వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప ఆధ్వర్యంలో సబ్సిడీ కింద కిలో టమోటాలను రూ.50ల చొప్పున ఇస్తున్నారు. దీంతో మార్కెట్‌లో క్యూలైన్లు ఏర్పాటు చేసి ఒక ఆధార్ కార్డుకు 2కిలోల చొప్పున సబ్సిడీతో అందిస్తున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చైర్మన్ అన్ని ఏర్పాట్లు చేశారు. రెండు రోజులకొకసారి మార్కెట్‌లో 2 టన్నుల చొప్పున టమాటాలను తెప్పించి ప్రజలకు సబ్సిడీతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు


రైతులకు సలహాలు ఇస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

చక్రాయపేట : రైతులు తాము సాగుచేసిన పంటలకు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులను పొందవచ్చునని కడప డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు తెలిపారు. మారెళ్లమడక ఆర్బీకే పరిధిలో మంగళవారం ఆత్మ ఆధ్వర్యంలో వరి, మామిడి, చీనీ, పొలంబడి తదితర వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. శాస్త్రవేత్త ప్రత్యూష మాట్లాడుతూ వరి పంటలకు ఆశించే తెగుళ్లు, యాజమాన్య పద్ధతులపై వివరించారు. ఎఫ్‌టీసీ ఏవో పద్మజ, ఆత్మ జిల్లా ప్రాజెక్టు అధికారి పద్మలత తదితర తోటలకు సంబంధించి సస్యరక్షణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో వీఏఏ అంజలి, ఆత్మ బీటీఎం రాజారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తులు పెంచేలా చూడాలి


మాట్లాడుతున్న మెప్మా అధికారి గంగులయ్య

పులివెందుల రూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో పాల ఉత్పత్తులు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని మెప్మా అధికారి గంగులయ్య తెలిపారు. మంగళవారం మెప్మా కార్యాలయంలో ఆయన ఉలిమెల్ల, పెద్దరంగాపురం, బ్రాహ్మణపల్లె గ్రామాల ఆర్పీలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పాడి రైతులకు రుణాలు ఇప్పించి పాల ఉత్పత్తులు పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. వైఎస్సార్ పాలవెల్లువ ద్వారా పాడి రైతులకు ప్రభుత్వం రుణాలు కూడా మంజూరు చేస్తుందన్నారు. అందువల్ల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పాల ఉత్పత్తులు పెంచేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మెప్మా సీఈఓలు నాయుడు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారిక ఖాజీగా అబ్దుల్లాహ్ మౌలానా

పులివెందుల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ ఖాజీల చట్టం ప్రకారం పులివెందుల పట్టణం, మండలానికి ప్రభుత్వ అధికారిక ఖాజీగా బీజాపూర్ అబ్దుల్లాహ్ మౌలానాను నియమించినట్లు పులివెందుల మైనార్టీ నాయకులు తెలిపారు. ఈయనను నియమించడంపై ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిని మంగళవారం మైనార్టీ నాయకులు కలిసి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం నూర్‌బాషా సంఘ ఉభయ రాష్ట్రాల అధ్యక్షుడు రసూల్, రాష్ట్ర సివిల్ స్లపయ్ డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లె కిశోర్, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

సేవకు సలాం



లక్షుమయ్యకు అన్నీ తానై..


పింఛన్ డబ్బులు ఇస్తున్న వలంటీర్ గురుప్రసాద్

ఈ ఫొటోలోని వ్యక్తి ఎస్.గురుప్రసాద్. తొండూరులో వలంటీర్‌గా పనిచేస్తున్నాడు. గ్రామానికి చెందిన లక్షుమయ్యకు ఆరోగ్యం సరిగా లేకున్నా ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ ఇచ్చి అతన్ని ఆసుపత్రికి తీసుకువెళ్లి ఆరోగ్యం బాగు చేయించాడు. ఏ అవసరం వచ్చినా నీ వెంట నేనున్నానంటూ లక్షుమయ్యకు ధైర్యం చెబుతూ అన్ని చూసుకునేవాడు.

– తొండూరు

ఆస్పత్రికి తీసుకువెళ్లి ఆరోగ్యం బాగుచేయించాడు



నాపేరు కటిక లక్షుమయ్య. తొండూరులో నివసిస్తున్నాను. కరోనా సమయంలో నా ఇంటి ఎదురుగా ఉన్న వ్యక్తికి కరోనా పాజిటివ్ వస్తే మేము ఇంటి నుంచి బయటకు వెళ్లాలన్నా భయపడేవారం. అలాంటి సమయంలో నా ఆరోగ్యం బాగాలేకుంటే వలంటీర్ గురుప్రసాద్ వచ్చి అస్పత్రికి తీసుకువెళ్లి మందులు తెచ్చి ఇచ్చాడు.

- లక్షుమయ్య(స్థానికుడు), తొండూరు

వలంటీర్ సేవలు మరువలేం..


వికలాంగురాలు త్రివేణికి తిరుపతికి వెళ్లి పింఛన్ అందిస్తున్న వలంటీర్ ముని ప్రతాప్

లింగాల మండం కామసముద్రం గ్రామానికి చెందిన వలంటీర్ మునిప్రతాప్ సేవలు మరువలేం. ఆసుపత్రిలో ఉన్న రోగులకు కూడా సేవలందించడం ఆనందంగా ఉంది. అతని పరిధిలోని త్రివేణి అనే వికలాంగురాలు ఎంతగానో అతన్ని అభినందిస్తుంది. గతంలో పింఛన్ కోసం గంటల తరబడి పంచాయతీ కార్యాలయాల వద్ద ఎదురుచూడాల్సి వచ్చేది. జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత వలంటీర్ల పుణ్యమా అని లబ్దిదారులు ఎక్కడ ఉంటే అక్కడే పింఛన్ ఇస్తున్నారు.

– లింగాల

ఆసుపత్రికి వచ్చి పింఛన్ అందించాడు..



నా పేరు త్రివేణి, మాది లింగాల మండలం కామసముద్రం గ్రామం, నేను వికలాంగురాలిని. నాకు ఆరోగ్యం బాగాలేక తిరుపతిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాను. వలంటీర్ ముని ప్రతాప్ తిరుపతిలోని ఆసుపత్రికి వచ్చి పింఛన్ అందించాడు. ఈ పింఛన్ డబ్బులు నాకు ఎంతో ఆసరా అయ్యాయి.

- త్రివేణి(దివ్యాంగురాలు), కామసముద్రం, లింగాల

ఇబ్బందిగా ఉన్నా సేవ చేసింది


సాల్మన్‌కు వైఎస్సార్ చేయూత పథక పత్రాన్ని అందిస్తున్న వలంటీర్ అనూష

పులివెందుల పట్టణానికి చెందిన వలంటీర్ అనూష గర్భిణిగా ఉంటూ ఎలాంటి విసుగు చెందకుండా తనకు కేటాయించిన ఇళ్లకు ఎంతో సేవ చేసింది. వారికి రావాల్సిన పథకాలు వివరిస్తూ వారికి పథకాలు వచ్చేలా చేసింది. వారికి ఇబ్బందిగా ఉంటే ఆర్థిక సాయం కూడా అందిస్తూ అందరి మన్ననలు పొందింది. ఉదయం లేవగానే గర్భిణిగా ఉన్నా తన పరిధిలో ఉన్న ఇళ్లకు వెళ్లి అందరినీ పలకరిస్తూ వారికి ఎటువంటి లోటు లేకుండా చూసుకునేది.

– పులివెందుల టౌన్

వలంటీర్ సేవలు అద్భుతం



నాపేరు సాల్మన్, మాది పులివెందుల టౌన్. మా వలంటీర్ అనూషను చూస్తే ఎంతో బాధేస్తోంది. ఆమె నిండు గర్భిణి అయినప్పటికి మాకు సచివాలయంలో ఎటువంటి పని ఉన్నా చెప్పిన వెంటనే పనిచేసి పెడుతుంది. నెలా వచ్చిందంటే మొదటి రోజే మా ఇంట్లో వైఎస్సార్ ఫించన్ మా చేతిలో ఉంటుంది.

- సాల్మన్(స్థానికుడు), పులివెందుల

నిజాయితీగా సేవలు


తెల్లవారు జామునే వృద్ధురాలికి పింఛన్ ఇస్తున్న వలంటీర్ సుబ్బారెడ్డి

లింగారెడ్డిపల్లెకు చెందిన వలంటీర్ సుబ్బారెడ్డి నిజాయితీగా సేవలను అందిస్తున్నాడు. ఇతనికి కేటాయించిన 50 ఇళ్లలో కరోనా సమయంలో ధైర్యంగా బయటకు వచ్చి తన పరిధిలోని లబిదారులకు సేవలందించారు. వృద్ధులకు ఫించన్లు పంపిణీ చేయడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అవసరమైన మందులను అందజేశాడు. వారికి ఏ అవసరం వచ్చినా కుటుంబ సభ్యుడిలా వచ్చి సేవలు అందించాడు.

– చింతకొమ్మదిన్నె

కుటుంబ సభ్యుడిలా సేవలందించాడు ..



నాపేరు గంగమ్మ, మాది లింగారెడ్డిపల్లె. నాకు ప్రభుత్వం నుంచి ప్రతినెల వస్తున్న వితంతు పెన్షన్‌ను వలంటీర్ సుబ్బారెడ్డి ఇంటి వద్దకు వచ్చి కుటుంబ సభ్యుడిలా అందజేస్తున్నాడు. ఏ అవసరం వచ్చినా సోదరుడిలా అప్యాయంగా ప్రభుత్వంకు సబంధించిన పథకాలను అందిస్తున్నాడు. చదువు రాని మేము గతంలో కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడే వాళ్ళం.

-వెల్లటూరు గంగమ్మ, లింగారెడ్డిపల్లె, సీకేదిన్నె మండలం

భూ రక్ష–భూ రీసర్వేపై అవగాహన

చెన్నూరు : వైఎస్సార్ జగనన్న భూ రక్ష - భూ రీసర్వే, డ్రోన్ల ద్వారా చేపట్టి తద్వారా రైతుల భూ హద్దులను నిర్ణయించే విధానంపై మండల సర్వేయర్ సోమశేఖర్ మంగళవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు. జగనన్న భూ రక్ష భూ రీ సర్వే ద్వారా చెన్నూరు గ్రామానికి సంబంధించి 14,67 ఎకరాల 19 సెంట్లల్లో రీ సర్వే నిర్వహిస్తామన్నారు. ఇందులో రైతులకు సంబంధించి సుమారు 675 ఖాతాలు, 494 సర్వే నంబర్లు ఉన్నాయని, రైతులు చేయాల్సిందల్లా తమ భూములకు సంబంధించిన హద్దులను తమకు చూపిస్తే గ్రౌండ్ ట్రూయింగ్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో గంగనపల్లి సురేష్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, సర్వేయర్ పవన్‌కుమార్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

పులివెందుల రూరల్ : పట్టణంలోని న్యాక్ అకాడమిలో రెండు నెలల ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని న్యాక్ ఇన్‌చార్జి రాకేష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పులివెందుల నేషనల్ అకాడమిలో అసిస్టెంట్ సర్వేయర్, ఎక్స్‌కవేటర్ ఆపరేటర్, జేసీబీ డ్రైవర్, కుట్టు మిషన్‌కు సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయని.. అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9885331972 అనే ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలన్నారు.